కథ

# అమ్మ

కన్నడమూలం:
డా॥ సి.ఎస్. నంజుండయ్య
తెలుగు అనువాదం:
కృష్ణమూర్తి కలుమంగి

కాశీలో నెలరోజులు వుండి, అక్కడి జనజీవనాన్ని కళ్లారా చూసి రావడానికి వెళ్లిన నాకు ఆ ముప్పై రోజులు ఎలా గడిచిపోయాయన్నదే తెలియలేదు. అంతరంగంలో అనుభవం అనే ముద్రవేశాయి. అయితే, ఇలాంటి స్థలం నుంచి వెళ్లి పోయే ఆఖరి గడియలో జరిగిన ఒక హృదయవిదారకమైన ఘటన నా గుండెపై బండరాయిని మోపినట్టు మనస్సులో కూర్చుండిపోయింది. 'సుఖాన్ని పంచితే ఎక్కువవుతుంది, దుఃఖాన్ని పంచితే తేలికౌతుంది' అని గొప్పవారు చెప్పిన విషయాలు జ్ఞాపకమొచ్చి, నా గుండె బరువును దించుకోడానికి ఆ విషయాన్ని మీతో పంచుకుంటున్నాను.

కాశీ నుంచి బయలుదేరే గంగాకావేరి రైలులో శిమోగాకు వాపసు రావడానికి మా నలుగురికీ సీట్లు రిజర్వ్ చేయబడ్డాయి. కాశీ నుండి మేము తెచ్చుకోవాలనుకున్న మా లిస్ట్‌లోని వస్తువులతో బాటు మిత్రులనేకులు తెమ్మని చెప్పిన వస్తువులను కూడా కొని ప్యాక్ చేసి వుంచాము. కాశీలో విశేషంగా పేరుపొందిన అక్కడి ప్రజలచే తయారుచేసిన పలురకాల వస్తువులను కొన్నాం. వీటన్నింటిని అట్టపెట్టెలో నింపి మూడు గంటల కల్లా రైల్వేస్టేషన్‌కు తరలించవలసిందిగా జటకా బండిని తోలే మల్లికార్జునిడికి చెప్పి ఒప్పించాము. మల్లికార్జునుడు కన్నడంవాడే.

ఆరోజు ఉందయం టిఫిన్ ముగించిన నేను మళ్లీ కాశీకి వచ్చి వెళ్లే అవకాశం దొరుకుతుందో లేదో అనుకుని మరోసారి కాశీ విశ్వనాథుని దర్శించడానికి అందరినీ పిలుచుకువెళ్లాను. మేము నలుగురం దేవాలయం, ఆవరణంలోకి వెళ్లాం. ఆరోజు భక్తుల సంఖ్య ద్విగుణీకృతమైవుంది. ఎలాగోలా క్యూలో నిలబడ్డాం. క్యూ చాలా పొడవుగా వుంది. వెంటతీసుకెళ్లిన పూలహారం, పాలు విశ్వనాథునికి మా చేతులారా అర్పించి వచ్చేసరికి తలప్రాణం తోక కొచ్చింది. బయటి ఎండ వేడికి సెగ, చుట్టూ గుమిగూడిన మనుషుల చెమట వాసన. దానికితోడు అగవరత్తులు వెదజల్లుతున్న పొగనిండిన వాతావరణం అన్నీ చేరి అక్కడ్నుంచి ఎప్పుడు బయటపడదామా అని మనసు ఆరాటపడుతుంది. చుట్టూ పోలీసులు వున్నందున దొంగల, దగాకోరుల భయం లేదు. కానీ, దారితప్పి పోయి ఎక్కడ పాండాల ఇక్కట్లకు లోనవుతామోనన్న ఆ శంక మాత్రం ప్రతి భక్తుని మనస్సులో పుట్టడం సహజమే. నా భార్యాపిల్లలకు 'జాగ్రత్తగా రండి' అని సమయం దొరికినప్పుడల్లా చెప్తూనే వున్నాను. అన్నపూర్ణ దేవాలయం తర్వాత విశ్వనాథుని దేవాలయాల ప్రాంగణాలను చుట్టివచ్చాం. మసీదుకు అభిముఖంగా ఉన్న బసవుని విగ్రహం దగ్గర కొంత సమయం కూర్చున్నాం. ఈ దేవస్థానాల గురించే మా మాటలు సాగుతున్నాయి.

మా మాటలు ఆ విధంగా సాగుతున్న సమయంలో చుట్టూవున్న జనాన్ని తోసుకుంటూ అక్కడెక్కడ్నుంచో ఓ ముసలావిడ మావైపు వచ్చింది. తెల్లచీర కట్టింది. అదే రంగు బట్ట మూటొకటి చంకన పెట్టుకుంది. చేతిలో మరచెంబు వుంది. చర్మం ముడతలు పడివుంది. అలసి వుంది. శరీరం కృశమైంది.



తలనిండా తెల్లవెంట్రుకలు. నుదుటిమీద కుంకుమ లేదు. కాళ్లు కొంచెం వాచి యున్నాయి. ముంగాలి దగ్గర దెబ్బ తగిలిందేమో రక్తం కారి ఎండివుంది. పాత కన్నడ సినిమాల నాయిక పండరీబాయి ఇలాంటి మూటనే పట్టుకుని అలమటించే ఎన్నో దృశ్యాలు జ్ఞాపకం వచ్చాయి. దగ్గరకొచ్చి వెంటనే నా చేయి పట్టుకుని ఏకధాటిగా మాట్లాడసాగింది.

"ఒరేయ్ అబ్బాయ్, నన్నిక్కడ వదిలిపెట్టి ఇన్నాళ్లుగా నువ్వెక్కడికి వెళ్లావ్...? కుంభమేళం జరిగేప్పుడు నన్నిక్కడికి తీసుకొచ్చావ్! ఇక్కడే వదిలి వెళ్లిపోయేదేనా? ఎంతో కష్టపడి నిన్ను పెంచి పెద్ద చేసినందుకు ఇదేనా నువ్వు చేసేది? ఇన్ని నెలలూ నా గురించి వెదుకుతున్నా వనుకున్నాను. కానీ నువ్వేమో పెళ్లాం బిడ్డలతో సుఖంగా వున్నట్టున్నావు. ఈ జన్మలో మళ్లీ నిన్ను చూస్తానో లేదో అని భయపడ్డాను. నన్నొక్కత్తెనే ఈ పరాయివూర్లో విడిచి వెళ్లిపోవడానికి నీకు మనసెలా వచ్చిందిరా? పోనీలే... ఇప్పుడైనా దొరికావు కద. పద. నన్నిప్పుడే వూరికి తీసుకెళ్లు. విశ్వనాథుని దయవల్ల నువ్వు మళ్లీ నాకు దొరికావు. ఇక నిన్ను వదలను. రా ఇంటికి పోదాం" అంటూ పట్టుకున్న చెయ్యిని లాగుతూ వుంది.

నాకు ఆశ్చర్యం, భయం, దడ అన్నీ ఒకేసారి అనుభవమై ఒళ్లంతా చెమట పట్టింది. నా అమ్మేమో వూర్లో వుంది. ఆరోగ్యం బాగుండక మాతోపాటు కాశీకి రాలేదు అంతే. ఎవరో తెలియని, కన్నడం మాట్లాడుతున్న ఈ అవ్వ అనుకోకుండా కనిపించడం వల్లా, ఆమె మాటలవల్లా నాగొంతు తడారింది. మాటరాక పదాల కోసం ఆరాటపడ్డాను.

"అమ్మా, మీరెవరో ఏమో? బహుశా మీ అబ్బాయి నాలాగే ఉండడం వల్ల మీరు తప్పుగా భావించివుంటారు. ఆలోచించి చూడండి. నేను మాత్రం మీ అబ్బాయిని కాను" అన్నాను.

వెంటనే ఆమె "ఏరా... నన్నే నువ్వెవరు అని అడుగుతావురా నువ్వు! కృతఘ్నుడా, నా కడుపున ఎలాంటి కొడుకువి పుట్టావురా... అయ్యో..." అంటూ ఏడ్వడం మొదలెట్టింది.

ఆ అవ్వ మాటలు, నడవడి, నా భార్యాబిడ్డలను ఆశ్చర్యంలో ముంచాయి. నేనో సత్యాన్ని దాచిపెట్టినట్టు, కపటనాటకధారినైనట్టు నావైపే చూడ్డం మొదలుపెట్టారు. పిల్లలకైతే తమ నిజమైన అవ్వ ఎవరు... ఇంట్లో వున్న అవ్వా లేక ఈ అవ్వా అనే సందేహం రావడానికి ఆస్కారం వుంది. కానీ భార్యకు నిజం తెలుసు కదా. రెండు అడుగులు వెనక్కి వేసిన నా భార్య దగ్గరకొచ్చి అవ్వ చేయి పట్టుకుని...

"అవ్వా, మీరెవరో ఏమిటో మాకు తెలియదు. వీరి చేయి పట్టుకుని మీరేమేమో మాట్లాడుతున్నారు, వదలండి" అని చెప్పింది.

ఈ మాటలు అవ్వ ఏడ్పును పెంచాయి "నేను నీ అత్తను తెలుసా! నన్నే నువ్వెవరో అంటావా? అత్తను గౌరవించని నువ్వేం కోడలివి?... వెళ్లవతలకు..." అని బిగ్గరగా అరిచింది. నన్ను దేవాలయం వాకిలి వైపుకు లాక్కెళ్లడానికి మొదలుపెట్టింది. అమాయక జనాల్ని కేడీలు బ్లాక్‌మెయిల్ చేయడం గురించి విన్నవున్న నేను...

"చూడవ్వా... నువ్వెవరో ఏమిటో మాకు తెలియదు. నా తల్లి వూర్లో వుంది. నేను నిన్ను చూస్తుండడం ఇదే మొదటిసారి. నువ్వు నా తల్లివి కాదు. ఏమీ కాదు. డబ్బు కావాలంటే అడుగు. ఎంతోకొంత తీసుకుని బ్రతుక్కో పో" అంటూ జేబులోంచి ఏభైరూపాయల నోటొకటి తీసి ఆమె చేతికిచ్చాను.

"ఏరా అబ్బాయ్, అప్పుడు నువ్వు నన్ను కాశీలో వదిలి వెళ్లడమే కాకుండా, ఇప్పుడు ఈ ఏభై రూపాయలు ఇచ్చేసి చేతులు కడుక్కుందామనుకుంటున్నావా... వద్దురా... అబ్బాయీ, ఈ నాటకం ఆడొద్దురా... నీ తల్లినిరా నేను... నువ్వే కాదంటే నేనెక్కడికి వెళ్తానురా? ఇన్నాళ్లూ అక్కడిక్కడ వీథుల్లో, దేవాలయాల వాకిళ్ల దగ్గర, సందుగొందుల్లో కాలం గడిపాను...ఇంకెన్నాళ్లు వుంటానో ఏమో తెలియదు. తీసుకెళ్లు. నువ్వు మళ్లీ మళ్లీ నేను నీ తల్లిని కాదంటే నేనిక్కడే చచ్చిపోతానంతే. కాశీ విశ్వనాథునిపై ఆన" అంటూ నేనిచ్చిన నోటును నా

ఇద్దరు మహిళా పోలీసుల మధ్యన ఖైదీలా, ఏదో చెయ్యరాని పని చేసి పట్టుబడిపోయినవాడిలా, అవమానంతో తలదించుకుని కాశీలోని వీధుల్లో నడిచాను. నా పెళ్లాంబిడ్డలు సైతం అవమానాన్ని భరించలేకపోతున్నారు. మౌనంగా నన్నూ, అవ్వనూ అనుసరిస్తున్నారు. చెప్పుకోడానికి ఏ పనీపాటాలేని అలగాజనం కూడా మమ్మల్ని వెంబడిస్తున్నారు.

## అరటి వైద్యం

అరటి పండులో సంపూర్ణంగా పోషకతత్వాలుండబట్టే దాన్ని పేదవారి ఆపిల్ అన్నారు. కాయలను కూరలు, పచ్చళ్లు, హల్వాలు, బజ్జీలు, పొడి వగైరా వంటకాలకు వాడుకుంటూ, పండును డైరెక్టుగా తీసుకుంటాం. భోజనం తరువాత అరటి పండు తినటం వల్ల తాజాగా, ఉత్సాహంగా వుండొచ్చు. వెంటనే రక్తంలో కలిసిపోయే చక్కెర పదార్థాలున్నాయి కాబట్టి క్రీడాకారులు తీసుకుంటుంటారు, ఇన్‌స్టాంట్ ఫుడ్‌గా. బాగా పండిన అరటి పండును డయేరియా, డిసెంట్రీలకు చక్కగా పని చేస్తే, కాస్త పచ్చిగా వున్నది మలబద్ధానికీ, పైల్స్‌కూ మంచి మందు. డీ హైడ్రేషన్, వాంతులు, కండరాల నొప్పులు, గుండె లయను క్రమబద్ధం చేయటంలో అరటి పండు పాత్ర చాలా వుంది. అరటి పండులో బి విటమిన్లు ఎక్కువ కనుక హార్ట్ అటాక్ రాకుండా నిరోధిస్తుంది. కాలిన గాయాలు, కోతలకు పండిన అరటి పళ్ల గుజ్జును మందుగా రాసి కట్టు కడతారు. ఫేస్ పాక్‌లకు కూడా అరటి పళ్ల గుజ్జు పనికొస్తుంది. అసిడిటీ, అల్సర్లకు కూడా అరటి పండు దివ్యౌషధం.

ఎన్.



కాలిదగ్గర విసిరిపారేసి కూర్చుని ఇంకా బిగ్గరగా ఏడ్వడం మొదలుపెట్టింది. నేను ఆ డబ్బును తీసుకుని మళ్లీ ఆమె చేతికివ్వబోయాను. ఆమె లేచి నిలబడి రోషంతో చెయ్యెత్తి నా చెంపమీద ఒక దెబ్బ కూడా వేసింది. నా చేయి పట్టుకు లాగుతూ...

"తల్లిని కాదనే నీపై కంప్లైంట్ చేస్తాను. పద పోలీసు స్టేషనుకు. తల్లిని వదిలివెళ్లిన కొడుకు ఇతడేనని అందరికీ తెలియనీ... రా..." అనసాగింది.

నాకు తెలియకుండానే అపరాధినేమో అనే మనోభావం నాలో తలెత్తింది. ఆమె అబ్బాయి ఎవరైయుండొచ్చు. నేను మాత్రం కాదు. ఆమె అబ్బాయి ఆమెను త్యజించడానికీ నాకూ ఏదైనా బాదరాయణ సంబంధం వుందా? వయస్సయిపోయిన తల్లిని వదిలివేయమని ఎక్కడా ఎవరికీ నేను చెప్పినట్లు జ్ఞాపకం లేదు. ఇలావున్నా, ఈ రోజు ఈ సమస్య మాకెందుకు ఎదురయ్యింది? చుట్టూ గుమిగూడిన జనానికి మేము మ్యూజియం పీసులయ్యాము. మా కన్నడబాష వారెవ్వరికీ అర్థం కావటం లేదు. కానీ జరుగుతున్న రాద్ధాంతాన్ని కుతూహలంతో, విస్మయంతో చూస్తున్నారు.

ఆ అవ్వ నా చెంపమీద ఓ దెబ్బవేసి, నా చెయ్యి పట్టుకుని లాగుతూ దగ్గరలో వున్న స్తంభం పక్కన నిలుచున్న లావుగావున్న పోలీసుదగ్గర తీసుకెళ్లి...

"చూడయ్యా... వీడు నా కొడుకు. నేను వీడి తల్లిని. కుంభమేళం సమయంలో తీసుకొచ్చి నన్నిక్కడ వదిలివెళ్లిన వాడు మళ్లీ ఇప్పుడు వచ్చాడు. కానీ నన్ను పిలుచుకెళ్లడట. చూడు. నువ్వైనా బుద్ధి చెప్పు. నన్నిక్కడ్నించి తీసుకెళ్లమని ఆర్డర్లు వేయ్..." అంది.

దేవాలయం అటూ ఇటూ తన మూటా ముల్లె ఎత్తుకుని తిరుగుతున్న ఆమెను ఇక్కడి పోలీసులందరూ చూసే వుండాలి. అనాథలు, నిర్గతిరులు, పతితులు పిల్లలచేత వంచించబడ్డవారు, త్యజింప బడ్డవారు ఇలాంటి వారందరూ చేరుకునే స్థలం ఇదే కదా. ఈ పాప సమాజం వీటన్నింటినీ ఓ మూగ ప్రేక్షకుడిలా చూస్తూ తన అసహాయకతను చాటుతుంది కదూ?

ఆ పోలీసు గడుసైన ధ్వనితో అరిచాడు. కన్నడం అర్థం కాకపోయినా, కన్నీటి భాష వాడికి అర్థం అయినట్టుంది. "అనవసరంగా సమస్యను పెంచకుండా, నీ తల్లియైన ఈమెను పిలుచుకుని వూరికెళ్లు. మీ గోల ఇలాగే కొనసాగితే, నీకు స్టేషన్ చూపిస్తాను" అంటూ హిందీలో ఏమోమో వాగాడు. నేను ఇంగ్లీషులో "అయ్యా, ఈమెవరో ఏమో నాకు తెలియదు. నన్నే తన అబ్బాయని భ్రమించి గొడవ చేస్తుంది. దయచేసి తప్పించండి" అని కోరాను.

అక్కడి చట్టాన్ని పాలించడం అతని ప్రథమకర్తవ్యం. ఎప్పుడూ అక్కడ జగడాలు, గోల, కొట్లాడుకోవడం వంటివి జరగకుండా చూసుకోవడం, కాపలాకాయడం అతనిపని. కానీ ఈ అవ్వ తెచ్చిపెట్టిన సమస్య అతనికి వ్యాప్తికి మించింది. అందుకని తనకింద పనిచేసే ఇద్దరు మహిళా పోలీసులతో హిందీలో "వీరందరినీ స్టేషన్‌కు తీసుకెళ్లి ఇన్‌స్పెక్టర్ భట్టాచార్యుల ముందు నిలబెట్టండి. వారే ఈ సమస్యను పరిష్కరించని" అని తాకీదు చేశాడు.

ఆ తర్వాత పదిపదిహేను నిమిషాలు నా జీవితంలో మరువలేని చాలా చెడ్డక్షణాలుగా మిగిలాయని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఇద్దరు మహిళా పోలీసుల మధ్యన ఖైదీలా, ఏదో చెయ్యరాని పనిచేసి పట్టుబడిపోయినవాడిలా, అవమానంతో తలదించుకుని కాళీలోని వీథుల్లో నడిచాను. నా పెళ్లాంబిడ్డలు సైతం అవమానాన్ని భరించలేకపోతున్నారు. మౌనంగా నన్నూ, అవ్వనూ అనుసరిస్తున్నారు. చెప్పుకోడానికి ఏ పనీపాటాలేని అలగాజనం కూడా మమ్మల్ని వెంబడిస్తున్నారు. వీథిలోని రెండువక్కలా జనం నిలబడి ఈ దృశ్యాన్ని ముచ్చటగా చూస్తున్నారు.

ఓ వైపు నా భార్య "కాదండీ... మాకు శనిదోషం ఏదైనా పట్టుకుందేమో? ఏదో వచ్చి చూసి వెళ్దామనుకుంటే ఈ పీడ వక్రించింది. ఇప్పుడెలాగండీ వదిలించుకోవడం?" అంటోంది. మరోవైపు ఆ అవ్వ తనకు జ్ఞాపకమున్నన్ని రకరకాల తిట్లతో తిడుతుంది. అప్పుడప్పుడూ ఈ ఇద్దరూ ఏడుస్తుండడం గమనించాను. నేనున్న శిమోగాలో పోలీసులు దొంగలను పట్టుకెళ్లే దృశ్యం నా కళ్లముందు మెదిలింది. నేనప్పుడు వీధి పక్కలో నిలబడి అసహాయకుడిగా చూచేవాడిని. ఇప్పుడు పాత్రలు తారుమారై జనం నన్ను చూసి 'ఛూ' అని ఉమ్మేలా అయిందని బాధపడ్డాను. ఇలాంటి మానసిక ఆవేదనను ఎలా అనుభవించేది? దీనికి అంతం వుందా? మనస్సు ఏవేవో తర్కించడం ప్రారంభించింది.

హృదయాన్ని కరిగించే అవ్వ కన్నీరు నా గుండెను గుచ్చింది. తనే పెంచిన పిల్లలచేత తిరస్కరించబడి, పరిత్యక్తురాలై, తిండీ బట్టాలేక, పరచడానికీ కప్పుకోడానికీ లేక, దేవాలయాల ఆవరణాలలో కాలం వెళ్లబుచ్చుతున్న ఆమె మూగవేదనకు భాషాలేవనం ఇవ్వడం సాధ్యమేనా? భాష మాత్రం ఆమె వేదననంతా భరిస్తుందా? ఆలోచించాను.

పోలీసు స్టేషనులో అధికారులు అడుగవచ్చునుకున్న ప్రశ్నలన్నింటికీ

## మెడ నొప్పి తగ్గించుకోవటమెలా?

మెడ చుట్టూ ఓ పెద్ద కంటె వంటి సాధనంతో కనిపిస్తుంటారు కొందరు. ఏమిటే సంగతంటే స్పాండిలైటిస్ (ఇదో రకం మెడ నొప్పి) అని సమాధానం వస్తుంది. కొన్నాళ్ల తరువాత తగ్గుతుంది. తరువాత మరెప్పుడో దాడి చేస్తుంటుంది. ఇట్లా మెడ నొప్పి రావటానికి సరైన భంగిమల్లో కూర్చోకపోవటమేనంటున్నారు పరిశీలకులు. కంప్యూటర్ల మీద పని చేసుకునేవారు కాస్త వంకరగా కూర్చోవటం, కంప్యూటర్‌ను తమ దృష్టికి నేరుగా కాకుండా కాస్త పక్కకు పెట్టుకుని అదే అదే పనిగా చూడటం వల్ల మెడలోని సున్నితమైన ఎముకలకు శ్రమ కలుగుతుంది. ఆ శ్రమ భారం ఎక్కువైతే నొప్పి వస్తుంది. మెడను ఒక వైపు నుంచి మరో వేపుగా వాల్చటం, ముందుకు బాగా వంచటం, వెనక్కు వంచటం వంటి ఎక్సర్‌సైజులు చేయటం, అవకతవకగా కూర్చోకుండా సరిగ్గా నిటారుగా వీపు భాగానికి అలసట కలగనీయకుండా కూర్చోవటం చేస్తే మెడ నొప్పి వచ్చే అవకాశమే వుండదంటున్నారు వైద్యనిపుణులు. స్ట్రెస్ వల్ల కూడా శరీరభాగాలకు నొప్పులు కలుగుతాయుట. కనుక స్ట్రెస్‌ను దగ్గరకు రానీయకుండా వుండటం అన్నిటి కన్నా ముఖ్యం.

ఎస్.



జవాబులను మనసులోనే తయారుచేసుకున్నాను. ఓ అపరిచితురాలు వున్నట్టుండి వచ్చి కొడుకు కాని వాడిని కొడుకని పిలుస్తూ, అరుస్తూ మానసికంగా హింస పెడుతుంటే ఎవరు మాత్రం ఏం చేయగలరు? సమస్యను ఎలా పరిష్కరించగలరు? అదే స్థానంలో నా తల్లిగానీ, నా భార్యగానీ వుండివుంటే నా ప్రతిక్రియ ఎలా వుండేదో? ఊహించలేకపోయాను.

ఠాణాలో పోలీస్ ఇన్స్పెక్టర్ భట్టాచార్యగారు లేరు. కుర్చీలో కూర్చున్న ఒకతను మహిళా పోలీసులనుంచి వివరాలు సేకరించి "ఏ క్యాహో గయా భయ్యా... క్యా బాత్ హై?" అంటూ నాతో మాట్లాడ్డానికి మొదలుపెట్టాడు. కానీ అంతలోనే ఆ అవ్వ అందుకుని మా అందరి మాటలకంటే కూడా బిగ్గరగా ఏడుస్తూ తన కథ చెప్పడం ప్రారంభించింది. ఆమె సారాంశం ఇది...

000

"ఇదే సంవత్సరం జనవరిలో జరిగిన మహాకుంభమేళానికి ఆమె కొడుకునైన నేను (?) తీర్థహళ్లిలోని శంకరపురం నుంచి ఇక్కడికి తీసుకొచ్చాను. లక్ష్మణుడు మోసంతో సీతను అడవిలో వదిలినట్టు, కాశీలో ఆమెను వదిలివెళ్లి పెద్దపాపం చేశాను. దాంతో ఆమె మనస్సుకు తీవ్రమైన గాయమై చెప్పనలవి కాని బాధను అనుభవిస్తుంది. తల్లిని తిరస్కరించిన నేను నీచుణ్ణి. పరమనీచుణ్ణి. దయతో ఈ కేసును నమోదు చేసుకుని తల్లినైన ఆమెను కొడుకునైన నేను మళ్లీ వదిలి వెళ్లకుండా చూసుకోవాలి"

ఆమె బిగ్గరగా ఏడుస్తుండడంవల్ల, అతనికి కూడా ఏం చేయాలో తోచలేదు. "మా... మత్ రో... ధీరజ్ రఖో... సబ్ అచ్ఛా హీ హోగా..." అంటూ దగ్గరికొచ్చి ఆమె తలపై చెయ్యిపెట్టి సమాధానం పరుస్తూ చెప్పాడు. కాశీలోని వీధుల్లో ఇలాంటి అనేకమందిని, ఈ అవ్వతో సహా అతను చూసివుండొచ్చు. అందుకే నావైపు మృదువుగా చూస్తూ హిందీలో "నువ్వు చదువుకున్నవాడిలా కనిపిస్తున్నావు. ఎందుకిలా చేశావ్? తల్లే దేవుడని అందరూ చెప్తారు. కానీ నువ్వేం చేశావ్? దేవుడు మెచ్చే పనేనా ఇది. ఎక్కువ గొడవ పెట్టుకోకుండా ఆమెను పిలుచుకెళ్లి రెండుముద్దలు అన్నం పెట్టు. ఆమెను చూస్తుంటే ఎక్కువ రోజులు బతికేలా లేదు" అని చెప్పాడు. ఈ సామాజిక సమస్య గురించి ఆలోచించి ఆలోచించి అనేక ప్రజ్ఞావంతుల మాదిరిగానే అతనూ మతి పోగొట్టుకుని వుండొచ్చు.



నన్ను స్టేషన్‌కు తీసుకొచ్చిన మహిళాపోలీసుల్లో ఒకామె నా దగ్గరకొచ్చి హిందీలో "నువ్వొక విలన్‌వి... నమక్ హరామ్... పాపిష్టోడా... పెళ్లాం పిల్లలను పోషిస్తున్న నీకు ఈ తల్లి మాత్రమే బరువయ్యిందా? సెల్లో పడేసి నాలుగు తంతే అన్నీ సరిపోతాయి" అంటూ అరిచింది.

అంతవరకూ మౌనంగా వున్న నేను "దయచేసి వినండి... ఈమె ఎవరో ఏమిటో నాకసలు తెలియదు. ఆమెవూరు మాత్రం నావూరుకు దగ్గరని ఇప్పుడే ఆమె చెప్తుండగా తెలిసింది. మేము మాట్లాడే భాష మాత్రం ఒక్కటే. కానీ నేనెవరో... ఆమె ఎవరో..." అని చెప్పాను. మరో మహిళా పోలీసు హిందీలో "ఒరేయ్ బద్మాష్... అబద్ధాలెందుకాడతావ్... మేమంతా ఇంత చెప్పినా కూడా ఆమెను తల్లే కాదంటావ్.... తొమ్మిదినెలలు కడుపులో దాచుకుని ప్రాణాన్ని పోసి పెంచినందుకు ఇదేనా నీ కర్తవ్యం? పేగును తెంచేశాక తల్లివేరు, బిడ్డవేరు అంటే ఎలా? తీసుకెళ్లి తల్లికి రెండుపూటలా భోజనం పెడుతూ చచ్చేంతవరకూ చూసుకో..." అని తిడుతూ చెప్పి, నా భార్య వైపుకు తిరిగి "ఏమ్మా... నీ మొగుడుకి కాస్త బుద్ధి చెప్పి నీ అత్తగారిని మీతోబాటు తీసుకెళ్లు... మంచిదవుతుంది" అని చెప్పింది.

నేను కొనసాగిస్తూ "ఆమెను పోషించే బాధ్యతను మీరు నాపై మోపేముందు నా మాటలు కాస్త వినండి... నా స్వంతతల్లి వూర్లో వుంది. విశ్వనాథుని సాక్షిగా ఈమె నా తల్లి కాదు. నన్ను మోసగించడానికో, డబ్బు గుంజడానికో ఈ నాటకాన్ని ఆడుతుంది. కావాలంటే వే॥బ్ర॥ శంకరశాస్త్రిగారికి ఫోన్ చేసి అడగండి. నా గురించిన వివరాలన్నీ వారికి తెలుసు" అంటూ వినయంగా చెప్పాను.

వే॥బ్ర॥ శంకరశాస్త్రిగారి పేరు విన్న తర్వాత వారి ముఖచర్యలు మారాయి. కొన్ని క్షణాల మౌనం ఆవరించింది. నా భార్య, పిల్లలు గోడకు ఆనుకుని నిలబడి ఏం జరుగబోతోందోనని భయపడుతున్నారు. ఏడ్చి ఏడ్చి అలిసిపోయిన అవ్వ అక్కడే కూర్చుని మా అందరినీ చూస్తూవుంది మౌనంగా.

ఈలోగా గతగతమని శబ్దం చేస్తూ జటకాబండి ఒకటి వచ్చి నిలిచింది స్టేషన్‌బయట. జటకా దిగి పోలీస్ అధికారి నేరుగా లోపలికొచ్చాడు. అతన్ని చూసి మిగిలిన వారందరూ నమస్కరించారు. అతనే భట్టాచార్యులయి వుండొచ్చని అనిపించింది నాకు. వచ్చినవాడే కుర్చీనిలాగి టేబుల్ ముందు కూర్చున్నాడు. అతని వెనుక వచ్చిన జటకా బండతను సామాన్లు నిండిన రెండు పెద్ద బ్యాగులను మోసుకొచ్చాడు. అతను కూర్చున్న కుర్చీ వెనుక పెట్టి తలకు చుట్టిన ఎర్రరంగు బట్టతో ముఖం తుడుచుకున్నాడు. "సాహెబ్... సబ్ ఠీక్ హైనా? మై జాతా హుం" అంటూ బయటికి వెళుతున్నవాడల్లా నా వైపు చూశాడు. వెంటనే దగ్గరకొచ్చి "ఇదేమిటి సార్, మీరిక్కడ? ఈ పోలీస్‌స్టేషన్‌లో! మీరు ఈ మధ్యాహ్నం రైలుకి వెళ్లాలి కదా, మూడుగంటలకు నన్ను రమ్మన్నారు కదా. ఇక్కెందుకున్నారు?" అని ప్రశ్నించాడు. ఔను. ఇతను మల్లిఖార్జునుడు. ఇంతకుముందు కాశీలోని 'జంగమబారి' మఠానికి వెళ్లేప్పుడు పరిచయమైన జటకావాడు. కన్నడంవాడు. నా భాషపై అభిమానాన్ని చూపించిన మంచి వ్యక్తిత్వమున్నవాడు.

నాకు పోయిన ప్రాణం వచ్చినట్టయింది. దగ్గరకొచ్చిన మల్లిఖార్జునుడికి సూక్ష్మంగా విషయాన్నంతా తెలిపాను. పరిహార మార్గమేదైనా చూడమన్నాను.

నాలుగైదు వాక్యాల్లో వివరించిన నా పరిస్థితిని అర్థం చేసుకున్నాడు. మహిళాపోలీసు దగ్గర కూర్చున్న అవ్వ దగ్గరికి అతను వెళ్లి "ఏమిటవ్వా, నువ్వు ఇక్కడికొచ్చావ్? ఈ రోజు ఎవరైనా ఇబ్బంది కలిగించారా, చెప్పవ్వా?" అని అడిగాడు.

మల్లికార్జునిడిని చూసిన అవ్వకు మాటలే రాలేదు. మా అందరి దృష్టి ఇప్పుడు వారిద్దరి మీద వుంది. మరిచిపోయినదేదో జ్ఞాపకం చేసుకుంటున్నట్టు, "చూడప్పా, నా అబ్బాయి వచ్చాడు చూడు. పోగొట్టుకున్న కొడుకు ఇప్పుడు మళ్లీ దొరికాడు. నన్ను శంకరాపురానికి తీసుకెళ్లమని నువ్వైనా చెప్పు" అంటూ మల్లిఖార్జునిడి చెయ్యి పట్టుకుంది అవ్వ.

ఆ అవ్వ పూర్వ ఇతిహాసమంతా తెలిసిన అతను అక్కడ్నించి లేచి పోలీసులధికారితో

హిందీలో "సాబ్, నాకు అవకాశమిస్తే ఈ ఇద్దరి సమస్యకు పరిహారాన్ని చూపిస్తాను. మీ ఎదురుగానే ఈ ఇవ్వ నిజం పలికేలా చేస్తాను" అన్నాడు.

పోలీసు అధికారి ఇది ఆశ్చర్యాన్ని కలిగించిందేమో. పరిస్థితిని తేలికపరిచే మనసు చేసిన అధికారి "మల్లికార్జున్, గో ఏహెడ్" అని చెప్పి ముందు ముందు ఏమౌతుందో చూద్దాంమ అని ఎదురు చూడసాగాడు.

మల్లికార్జునుడు బయటికెళ్లి జటకాబండిలో వున్న తన పెట్టెలోనుంచి ఓ పుస్తకాన్ని తెచ్చాడు. అవ్వ చేతులు పట్టుకుని నడిపించుకుంటూ కిటికీ వెలుతురువైపు తీసుకొచ్చి కూర్చోబెట్టాడు. పుస్తకాన్ని విప్పి ఆమె ముందుంచి "అవ్వా, ఈ ఫోటోలో వున్న మనిషి ఎవరో తెలుసా నీకు?" అని అడిగాడు.

"ఆ ఫోటో నాదే"

"నీ పేరేమిటి?"

"భాగీరథీ బాయి"

"నీకు మరోపేరు కూడా వుండాలే?"

"ఔను, లక్ష్మీబాయి"

"నీ వూరు ఏది?"

"తీర్థహళ్లి దగ్గర్లో శంకరపురం"

"నీ కొడుకు పేరేమిటి?"

"ప్రాణేశు... ప్రాణేశ్వరావు అని

"ఏం వుద్యోగం చేస్తుంటాడు"

"ఏమో నాకు ఇప్పుడు జ్ఞాపకం లేదు"

"నీ కోడలి పేరేమిటి?"

"భారతీబాయి"

"నిన్ను వారుబాగా చూసుకునేవారా?"

"ఔను, మొదట బాగానే చూసుకున్నారు... తర్వాత ఇక్కడకి తీసుకొచ్చేశారు"

"మీ వూరి గురించి నీకు ఇంకేమైనా జ్ఞాపకముందా?"

"జ్ఞాపకంగా ఇప్పుడేమీ మిగలలేదు"

"అక్కడ తేరు బజార్‌లో శ్రీమఠం వక్కలోనే మీ ఇల్లు వుండింది కదూ. నీ అబ్బాయికి భూమివుంది. వక్కలు పండుతారు. వడ్లు కూడా వస్తాయి. నీ అబ్బాయో, మరెవరో పరిచయమున్నవారు నిన్నిక్కడికి తీసుకొచ్చారు కదూ? కుంభమేళం రోజున నిన్నిక్కడ వదిలి వెళ్లారు. ఇప్పుడు జ్ఞాపకం చేసుకుని సరిగ్గా చూడు... వీరిద్దరూ నీ కొడుకూ కోడలేనా అని... " అంటూ మావైపు వేలు చూపించాడు.

"అబ్బాయ్, ఇప్పుడు కొంచెం కొంచెంగా జ్ఞాపకం వస్తోంది. వీరు వేరేవారు. వారందరూ కన్నడంలో మాట్లాడుకోవడం విని వీరే నా కొడుకు ప్రాణేశు... కోడలు భారతి అనుకున్నాను...!" ఆమె వాస్తవానికి వస్తూవుంది. మల్లికార్జునుడి తర్వాతి కొన్ని ప్రశ్నలకు ఆమె జవాబు చెప్పలేకపోయింది. ఓ క్షణం మౌనం వహించింది. కూర్చున్న చోటు నుంచి లేచి నేను మల్లిఖార్జునుడి చేతిలో వున్న పుస్తకాన్ని తీసుకున్నాను. అందులోని పేజీల్లో అతను రాసుకున్న వివరాలు చూశాను. కన్నడిగులు గురించి అతనికున్న నిజమైన అభిమానాన్ని చూసి అతని మరో ముఖం పరిచయం కలిగింది. మహాకుంభమేళం జరిగిన తర్వాత మొగుడు, పిల్లలు, ఇతర బంధువుల చేత తిరస్కరించబడిన ఇలాంటి వందల అవ్వల వివరాలు అందులో వున్నాయి. వారందరూ తమవారి రాకకోసం శబరిలా వేచియున్నారు. వారి ఫోటోలు తీసి అతికించి, ప్రభుత్వం వారు ఎవరికి ఏ ధర్మశాలలో వాసము ఏర్పరచాలో అన్నదీ రాసుకున్నాడు. వారు దారి తప్పిపోయినప్పుడు వెతికిపట్టి మళ్లీ ఆయా ధర్మశాలలకు చేర్చే శ్లాఘనీయమైన పనులెన్నో అతను చేసేవాడు.

భట్టాచార్యుల నుంచి కనుసైగలతోనే అనుమతి పొంది నా దగ్గరికొచ్చి "రండిసార్, మీ మధ్యాహ్నం ప్రయాణానికి మరీ ఆలస్యం కాకూడదు. ఇప్పుడేమో పన్నెండు పదిహేను అవుతుంది. మీకు ఇంకో రెండుగంటల సమయం వుంది. భోజనాలు ముగించుకుని ప్రయాణానికి సిద్ధంగా వుండండి. పదండి..." అన్నాడు.

"ఇది మనందరి తల్లుల కర్మకథ. జీవితకాలమంతా పిల్లల్ని మోసి పోషిస్తారు. వారి చివరిరోజుల్లో కృతఘ్నులైన పిల్లలు వారిని వదిలేస్తారు. పెన్షనో లేదా ఇంకేదైనా డబ్బు ఆదాయంవుంటే తమ దగ్గర పెట్టుకుంటారు. భర్తలు చనిపోయిన తర్వాత వీరు భారమవుతారు. జనవరిలో జరిగిన కుంభమేళం తర్వాత అసహాయులైన ఇలాంటి ఆడవాళ్లు ఇక్కడ ఎంతమంది మిగిలిపోయి వుంటారో మీకు తెలుసా సార్? పదిహేను వేలమంది. సంఖ్య వింటేనే ఎద ఝల్లుమంటుంది. కన్నడిగులు తాము కూడా ఎవ్వరికీ తీసిపోమని ఇలాంటి వందలాది ఆడవాళ్లను ఇక్కడ వదిలేసి వెళ్లిపోయారు. మేమంతా చేరి ఇలాంటివారి జాబితా తయారుచేసి భోజనానికీ, బట్టలకూ ఏర్పాటు చేశాం. ప్రభుత్వం కూడా కొంత ధనసహాయం చేస్తోంది."

"ఈ భాగీరథీబాయి నాకు నాలుగునెలలుగా తెలుసు. ఈమె మీ తెగవారే. మొదట్లో మానసికంగా బాగానే వుండింది. తనను వదిలివెళ్లిన కొడుకూ కోడలూ పాడైపోవాలని ఏనాడూ శపించలేదు. తనవారినుంచి తనే ఎక్కడో తప్పిపోయి వుంటానని భ్రమపడేది. ఇప్పుడు ఈమె మతి భ్రమించింది. కొన్ని రోజులు బాగానే వుంటుంది. ఎప్పుడైనా ఓసారి ఒత్తిడి పెరిగినప్పుడు అరవడం మొదలుపెడ్తుంది. తనలోతానే ఏవేవో మాట్లాడుకోవడం ఎన్నోసార్లు చూశాను. మొదట తన్ను తనే తిట్టుకుంటూ వుండేది. తనకోసం తన అబ్బాయి తప్పకుండా వస్తాడని చెప్తుండేది. ఎంతైనా, చెడ్డపిల్లలు వుండవచ్చునేమోగానీ, చెడ్డ తల్లులుండరు కదా సార్. అనాథనై నాకు ఇలాంటి వందల తల్లులున్నారు. వారి దుఃఖాన్నంతా సాధ్యమైనవరకూ తగ్గించడమే నా కర్తవ్యమని భావిస్తున్నాను. మరో జన్మ అంటూవుంటే తల్లిప్రేమ అనే భాగ్యానికి

## దేవుడి సైరన్ శంఖం

ఆలయాల్లోనూ, ఇళ్లలోనూ పూజకు ముందూ, శుభసందర్భాల్లోనూ శంఖారావం చేసే ఆచారం కొన్ని చోట్ల వుంది. యుద్ధారంభానికి ముందు లేదా పేన విజయం సాధించాక దాన్ని తెలిపేందుకూ కూడా శంఖాన్ని పూరిస్తారు. పూజాస్థలంలో శంఖాన్నుంచి దానిక్కూడా పూజలు చేస్తుంటారు. శంఖాన్ని పూరిస్తే ఓంకారం ధ్వనిస్తుంది. శ్రీమహావిష్ణువు శంఖధారి అని అందరికీ తెలుసు. ఆయన శంఖానికి పాంచజన్యమని పేరు. మనస్సుకు బాధ, చింత కలిగించే ఇతరాలోచనలను తొలగించి, ప్రశాంతపరిచేందుకు ప్రత్యేకంగా శంఖారావం చేస్తుంటారు. పూర్వం మన దేశమంతా గ్రామాలుగా వుండేది. అన్నిటినీ పర్యవేక్షించేది దేవాలయనిర్వాహకులు. వారు పూజానంతరం చేసే శంఖవాదం గ్రామమంతటా వినిపించేది. ఆలయాలకు వెళ్లలేనివారు ఆ శంఖనాదం వినగానే, భగవన్నామస్మరణ, ప్రార్థన చేసుకుని, తమ పనులు మొదలుపెట్టేవారు. పనులు చేస్తున్నవారు సైతం వాటిని ఆపి భగవత్ప్రార్థన చేసేవారు. అట్లా నిత్యకృత్యాల్లో భగవంతుణ్ని ప్రార్థించుకోవటం కూడా కలిసిపోయింది. శంఖాల్లో తీర్థం పోసి భక్తజనులకు ఇవ్వటం కూడా వుంది. శంఖంలో పోస్తే కానీ తీర్థం కాదనే సామెత కూడా దీని మూలంగానే పుట్టుంటుంది.

ఎస్.

నోచుకోవాలని విశ్వనాథున్ని వేడుకుంటూ వీరి సేవ చేస్తున్నాను. ఇది నా మూర్తిమాస్టారు నేర్పిన పాఠం సార్. మూర్తి మాస్టారునీ, వారి పాఠాలనూ నేను మరువలేను."

"మీకూ, మీ భార్యాపిల్లలకూ బేజారైయుండొచ్చని అనుకుంటాను. ఎక్కువగా ఆలోచించకండి. శాంతంగ వెళ్లిరండి... ఈ అవ్వను ఆమె వుంటున్న ధర్మశాలకు తీసుకెళ్లి వదిలి వస్తాను" అని మనసులోని మాటలన్నీ చెప్పాడు మల్లికార్జున్. భట్టాచార్యులు తమ కుర్చీలోంచి లేచి హిందీలో "ఇలాంటి ఘటనలు ఇక్కడ అప్పుడప్పుడూ జరుగుతుంటాయి. మేము కఠినంగా ప్రవర్తించ వలసి వస్తుంది. తప్పుగా భావించకండి. వెళ్లిరండి" అన్నారు. అక్కడే నిలుచున్న మహిళాపోలీసులిద్దరూ చిరునవ్వుతోనే విదాయం కోరారు. వారి చూపుల్లో జరిగినదంతా మంచికే జరిగిందనీ భావం కనిపించింది. ఆ ముగ్గురికీ మేము ధన్యవాదాలు తెలిపి మరో జటకాబండిని మాట్లాడుకుని వే॥బ్ర॥ శంకరశాస్త్రిగారి ఇంటికి బయలుదేరాం.

తీర్థయాత్రకని కాశీ వెళ్లిరావడం మాలో విశేషంగా భావిస్తాము. అక్కడికి వెళ్లినవారు ఇతర క్రియావిధులు జరిపించి ముగించే సమయంలో తమకిష్టమైన వస్తువులను త్యజించడం జరుగుతుంది. తద్వారా మనస్సును నిర్మలం చేసుకుంటారు. మోక్షం దారిలో పయనించడానికి సిద్ధమౌతారు. అయితే, కన్నతల్లుల్ని అక్కడికి పిలుచుకెళ్లి వచ్చేప్పుడు వారిని త్యజించి వచ్చేదాని వెనుకనున్న నీచమైన మనసులు ఎలాంటివి? ఇందులో కొడుకులకూ, కోడళ్లకూ, మనవలకూ ఇలా అందరికీ భాగముందా? తమకు కూడా రానున్న రోజుల్లో వయస్సు ముదిరిన తర్వాత ఇలాంటి దుర్గతే పట్టవచ్చునన్న పరిజ్ఞానం వీరెవ్వరికీ లేదా? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు నన్ను వేధిస్తున్నాయి.

ఇది జరిగి ఎన్నోరోజులు జరిగిపోయాయి. హృదయవిదారకంగా కన్నీరుమున్నీరుగా ఏడుస్తూ తన కొడుకు రాకకై అలమటిస్తున్న ఆ కన్నడతల్లి ఆక్రందనం నా చెవిలో ప్రతిధ్వనిస్తూనే వుంది. అలాంటి సంధిగ్ధావస్థలో నేను మాత్రం ఏమి చేసివుండొచ్చు? ఒకవేళ, ఆమెనుంచి ఆమె అబ్బాయి గురించిన వివరాలు ఖచ్చితంగా పొందడానికి సాధ్యమయివుంటే బహుశా ఏదైనా సహాయం చేసివుండవచ్చునేమో! నా పిచ్చిగానీ, ఎలాగైనా ఆమె కొడుకైన ప్రాణేశరావుని వెతికిబట్టుకుని, అతని తల్లివున్న పరిస్థితినీ, అనుభవిస్తున్న బాధలనీ, పడుతున్న వ్యథలనీ అతనికి తెలిపినా అనాథురాలిని చేసి వదిలివచ్చిన ఆ కొడుకు తన అమ్మను వాపసు పిలుచుకు వస్తాడా?... మీరే చెప్పండి..

■

## కాలెండరు కథ

కాలెండరంటే తెలియని వారుండరు. కానీ దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ ఒకటే రకంగా వుండదు. మనకు వేర్వేరు పేర్లున్న అరవై తెలుగు సంవత్సరాలున్నాయి. అరవై ముగిసిపోగానే మళ్లీ మొదటి నుంచి లెక్క ప్రారంభమవుతుంది. దక్షిణాదిలో ఒక రకమైన కాలెండరును పాటిస్తుండగా, ఉత్తరాదిన విక్రమశకాన్ని పాటిస్తారు. విక్రమార్కచక్రవర్తి పేరిట ఏర్పడిన ఈ లెక్క క్రీ.పూ. 57వ సంవత్సరంలో ప్రారంభమైంది. దాని ప్రకారం వాళ్లు నేడు 2059వ సంవత్సరంలో వున్నారు. మరో రాజైన శాలివాహనుని పేరిట వెలసిన శకసంవత్సరాల కాలెండరుంది. ఇది క్రీ.శ. 78వ సంవత్సరం నుంచి మొదలైంది. ఆ కాలెండరు పాటించేవారు 1924వ సంవత్సరంలో వున్నారు. మనం గ్రెగోరియన్ కాలెండరు ప్రకారం 2003వ సంవత్సరంలో వున్నాము. ఈజిప్టును పాలించిన జూలియస్ సీజర్, క్రీ.పూ. 48లో ప్రారంభించిన కాలెండరిది. దీన్నే నేడు ప్రపంచవ్యాప్తంగా పాటిస్తున్నారు. ఇది నేటి గ్రెగోరియన్ కాలెండరు కన్నా కాస్త తేడాతో వుంటుంది. అందుక్కారణం ఇందులో ఆగస్టు నెలకు ముప్పయ్ రోజులే వుడడం. అటు తరువాత అగస్టస్ సీజర్ కాలంలో ఫిబ్రవరి నెల నుంచి ఒక రోజును తొలగించి, దాన్ని ఆగస్టు నెలకు చేర్చారు. ఆ కాలెండరును జూలియస్ సీజర్ పేరిట వెలయించారు. దీంట్లో మార్చి నెల 25వ తారీఖుతో ఏడాది ప్రారంభమవుతుంది. దీన్ని కొన్ని మార్పులు చేసి గ్రెగోరియన్ కాలెండరు తయారైంది. 1582లో తొమ్మిదవ పోప్ గ్రెగరీ పేరిట వుందిది. దీన్ని అనుసరించి సంవత్సరాల్లో లీపు ఏడాదులను చేర్చారు. నాలుగేళ్ల కోసారి ఏడాదికి 366 రోజులుంటాయి. వసంతకాలంలో ఈస్టర్ పండుగను సులువుగా గుర్తించుకునేందుకు వీలుగా చేసుకున్నారు. అందుకని జనవరి 1 ఏడాదికి తొలి రోజైంది. ఈ కాలెండరు బ్రిటిష్ వారితో మన దేశానికి తరలివచ్చింది. కానీ ఇరవయ్యో శతాబ్దంలో కానీ రష్యా, ఇరాన్ వంటి రాజ్యాలు దీన్ని అంగీకరించలేదు. దీని ప్రకారం జనవరి 1ని కొత్త ఏడాదికి మొదటిరోజుగా అనుకుంటున్నా, చాలా చోట్ల ప్రాంతీయంగా కొత్త సంవత్సరాలు మారుతుంటాయి.

ఎస్.

